ధర్మపురి: అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కొడిమ్యాల: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు


కోరుట్ల రూరల్: చిన్నమెట్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, అధికారులు

ధర్మపురి/జగిత్యాల/జగిత్యాలటౌన్/టవర్ సర్కిల్/రూరల్/సారంగాపూర్/ మల్లాపూర్/ కొడిమ్యాల/కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం/ కథలాపూర్/ మేడిపల్లి/వెల్గటూర్, డిసెంబర్ 6: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జగిత్యాలలో అంబేద్కర్ చిత్రపటానికి టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నాకుమల్ల నర్సయ్య, బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శంకర్ బాబు, ఆర్‌యూపీపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గాదె నర్సింగ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూడూరి శోభన్, నాయకులు మాలెపు సుధాకర్, లక్ష్మీ రాజం, కొండ్ర రాంచందర్ రెడ్డి, అర్రె ప్రేమానందం, ప్రసాద్ గౌడ్, ఇబ్రహీం, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, అనంతుల గంగారెడ్డి, ఆశాది హరీశ్, ఆశాది రాజన్న, బేర మహేశ్, గౌడశెట్టి రాజన్న, అప్పం స్వామి, గంగారెడ్డి, గంగమల్లు, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండలంలోని అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మపురి ఏఎంసీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, దళిత సంఘాల నాయకులు పారుపెల్లి రాజమల్లయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలోని అంబేద్కర్ విగ్రహానికి మాదిగ జేఏసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీను (జగన్), మాదిగ జేఏసీ నాయకులు పర్లపల్లి ప్రసాద్, దుమాల నర్సయ్య, సురుగు శ్రీనివాస్, నేరేళ్ల మహేశ్, పర్లపల్లి ప్రభుదాస్, కొత్తూరి స్వామి, నారాయణ, కాంగ్రెస్ నాయకులు చిలువేరి నారాయణగౌడ్, మేన్నేని రాజ నర్సింగరావు, పిడుగు ప్రభాకర్‌రెడ్డి, గడ్డం జీవన్‌రెడ్డి, గోల్కొండ రాజు, రాజేందర్, ఎలగుర్తి రవీందర్, బోనగిరి లక్ష్మీనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలంలోని అంబేద్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నంలోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నియోజకవర్గ ఇన్‌చార్జి కంతి మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి, కథలాపూర్, భూషణరావుపేట, సిరికొండ గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్, అంబేద్కర్ సంఘాల నాయకులు కోట శంకర్, బత్తుల నరేశ్, మైస శ్రీధర్, వేముల కృష్ణ, కడారి శ్రీనివాస్, దొప్పల జలేందర్, శేఖర్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే, అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చిత్తారి ప్రభాకర్, నర్ర రాజేందర్, వేల్పుల ప్రవీణ్, తోట జగన్, మ్యాకల లక్ష్మణ్, గుమ్మడి జీవన్, బోదనపు చందు, కుకునూరి వంశీ, ఆశాది హరీశ్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పాల్గొన్నారు. పొలాస వ్యవసాయ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి అసోసియేట్ డీన్ డాక్టర్ భారతి నారాయణ భట్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు మహమూద్, సాహెద్‌బాబు, రవిచంద్ర, రవీందర్, రాజశేఖర్, రాములు, విశ్వనాథం, రాజేశం, సుగుణాకర్, మధుకర్, శ్రీనివాస్‌స్వామి, హరిప్రసాద్, కుమారస్వామి, మమత, శైలజ, శ్రావణి, ఇంద్రజ, రాధ, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, బేగ్, నజీమొద్దీన్, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, వేణు, ముజాహిద్‌ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు. మేడిపల్లి మండలం దమ్మన్నపేట, భీమారం మండలం గోవిందారంలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లుట్ల ప్రభాకర్, రవితేజ, పుర్రె చందు, బండపెల్లి భూమయ్య, ఏనుగుల శంకర్, నవనీత్, దాసరి మణి, రిషి, కట్కూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అంబేద్కర్ సంఘం నాయకులు తరల్ల తిరుపతి, అల్లునూరి సతీశ్, బోగె రాజయ్య, పూదరి రమేశ్, దుంపటి సత్యం, కాంశెట్టి రాజేందర్, శివ, గంగాదర్, తిరుపతి, గంగయ్య, సత్యం, రమేశ్, శ్రీనివాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీఎన్జీవో నాయకులు

సారంగాపూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు

యూనిఫామ్స్ పంపిణీ

సారంగాపూర్, డిసెంబర్ 6: రేచపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు రెండు జతల చొప్పున యూనిఫామ్స్ అధికారులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, సీడీపీవో వాణిశ్రీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు లత, శైలజ, అంగన్‌వాడీ టీచర్స్ జమున, శారద, డేజిపాల, నూతుల జమున, స్వప్న, సుజాత, స్వరూప, మాజీ వార్డు సభ్యుడు బేర మహేశ్, ఉపాధ్యాయులు శరత్, మునీందర్, రాజశేఖర్, ఏఎన్ఎం పద్మలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా ఆరట్టు

రాయికల్, డిసెంబర్ 6: పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవాన్ని శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి పురవీధుల గుండా ఉత్సవమూర్తిని ఊరేగింపు తీసుకువచ్చి పెద్ద చెరువులో అభిషేకం, చక్రస్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్‌శర్మ, ఆరట్టు ఉత్సవ దాత మిట్టపల్లి సత్యనారాయణ, గురుస్వాములు సింగని రమేశ్, మచ్చ శ్రీధర్, బండి గంగాధర్, వాసం రవికాంత్, సాంబారు శ్రీను, చింతల అజయ్, కట్ట వెంకటనర్సయ్య, శ్రావణ్, కైరం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, డిసెంబర్ 6: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ ఆలయంలో శుక్రవారం దీక్షాపరులు ఆరట్టు ఉత్సవం నిర్వహించారు. ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు జరిపించారు. అంతకుముందు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామి వారిని ఉంచి పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. మహాదేవస్వామి ఆలయంలోని కోనేరులో స్వామి వారి మూల విరాట్టుకు వేద పండితుడు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో మంగళ స్నానం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

కథలాపూర్, డిసెంబర్ 6: కథలాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థి బండి ఉదయ్‌కిరణ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అనిత, పీడీ రవీందర్ శుక్రవారం తెలిపారు. ఉదయ్‌కిరణ్‌ను ఉపాధ్యాయులతో పాటు వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు భాస్కర్ అభినందించారు.

నేటి నుంచి మల్లికార్జున స్వామి జాతర

గొల్లపెల్లి, డిసెంబర్ 6: గొల్లపెల్లి మండలం మల్లన్నపేటలోని మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న) ఆలయంలో శనివారం నుంచి నిర్వహించే జాతర ఉత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఈవో విక్రం తెలిపారు. ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేసినట్లు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ సంస్థ జగిత్యాల డిపో నుంచి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు తెలిపారు. భక్తుల వాహనాల కోసం పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా, ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కల్యాణం, ఆదివారం దండివారం, సోమవారం జాతర, మంగళవారం నాగవెల్లి, బుధవారం నుంచి 30వ తేదీ వరకు జాతర నిర్వహించనున్నారు. 30వ తేదీ సోమవారం రోజున ఉదయం 10గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, చండీ హవనం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈఓ విక్రం తెలిపారు..

రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌కు సత్కారం

కథలాపూర్, డిసెంబర్ 6: మండల కేంద్రంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డిని శుక్రవారం ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం భూమారెడ్డి, లక్ష్మణ్, లింగారావు, అశోక్, మల్లేశ్ పాల్గొన్నారు.

వివాహ వేడుకకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హాజరు

కథలాపూర్, డిసెంబర్ 6: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కల్లెడ శంకర్ అన్న కూతురు నిషా వివాహం శుక్రవారం స్థానిక ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. వివాహ వేడుకకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, గుండారపు గంగాధర్, సాయిరెడ్డి, శీలం మోహన్‌రెడ్డి, గంగు, మహేందర్‌రెడ్డి, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కోరుట్ల, డిసెంబర్ 6: ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని శనివారం నిర్వహించే రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను సీపీఐ, సీపీఎం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. ఇక్కడ నాయకులు ముక్రం, మౌళానా, ఆటో సంఘం సభ్యులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మెట్‌పల్లి, డిసెంబర్ 6: మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేగుంటలో తెడ్డు ముత్తయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులకు శుక్రవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు తోట శివకుమార్, ఎడ్మల లక్ష్మారెడ్డి, ట్రస్టు చైర్మన్ సంతోష్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే సంజయ్ పర్యటన

మెట్‌పల్లి, డిసెంబర్ 6: నియోజకవర్గంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పర్యటించనున్నారు. మల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో, మెట్‌పల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తారని క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్

జగిత్యాల, డిసెంబర్ 6: జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లెకు చెందిన బాపు రాజు ఆటోలో ప్రభుత్వ దవాఖానలో పని చేస్తున్న స్టాఫ్‌నర్సు సుష్మ ప్రయాణం చేయగా, తన సెల్‌ఫోన్ వెనకాల సీటులో మరిచిపోయి వెళ్లిపోయింది. గుర్తించిన బాపు రాజు సెల్‌ఫోన్‌ను సుష్మకు అప్పగించాడు.

ఈవీఎం గోదాం తనిఖీ

జగిత్యాల, డిసెంబర్ 6: ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం జగిత్యాలలోని ధరూర్ క్యాంప్‌లో గల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాంను కలెక్టర్ సత్యప్రసాద్ వివిధ పార్టీల నాయకులతో కలిసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవో మధుసూదన్, అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

కోరుట్ల రూరల్, డిసెంబర్ 6: చిన్నమెట్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రపూర్ణ కిశోర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కిషన్, మాజీ ఎంపీటీసీ పంచరి విజయ్‌కుమార్, నాయకులు సందిరెడ్డి తిరుపతి, రమేశ్, మహేశ్ పాల్గొన్నారు.

వన మహోత్సవం

మెట్‌పల్లి, డిసెంబర్ 6: పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం వన మహోత్సవం నిర్వహించారు. శాస్త్రి చౌరస్తా ఫౌంటేన్‌లో పూలు, డిజైన్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. మున్సిపల్ సిబ్బంది, తదితరులున్నారు.

మిల్క్‌కేక్ సీజ్

జగిత్యాల, డిసెంబర్ 6: జిల్లా కేంద్రంలోని ఓ మిల్క్ డెయిరీలో కొనుగోలు చేసిన మిల్క్‌కేక్‌కు ఫంగస్ వచ్చింది. ఈ నెల 3న షఖీల్ అనే వినియోగదారుడు స్థానిక ఓ దుకాణంలో మిల్క్ కేక్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లగా ఫంగస్ వచ్చినట్టు గుర్తించి దుకాణా నిర్వాహకులకు తెలిపాడు. వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష మిల్క్ డెయిరీలో తనిఖీలు చేపట్టారు. 20బీ బ్యాచ్ నంబర్ గల మిల్క్‌కేక్‌లను సీజ్ చేశారు.

భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

కోరుట్ల, డిసెంబర్ 6: భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని, సమానత్వాన్ని ప్రబోధించిన మహనీయుడని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కొనియాడారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ దార్శనికుడన్నారు. అంతకుముందు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య, సీఐ సురేశ్‌బాబు, తహసీల్దార్ కిషన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ అంబేద్కర్ సంఘం నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

10 నుంచి క్రీడా పోటీలు

పెగడపల్లి, డిసెంబర్ 6: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 7, 8వ తేదీల్లో గ్రామ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారు మండల స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎస్ఐ రవికిరణ్, పీడీ రమేశ్ పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన

మల్లాపూర్, డిసెంబర్ 6: వేంపల్లి-వెంకట్రావుపేట గ్రామంలో అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం అటవీ నిప్పు-నివారణ చర్యలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం మండలాధ్యక్షుడు రొడ్డ రాజు, బీట్ అధికారి ఇలియాస్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో డ్రై డే

కోరుట్ల రూరల్, డిసెంబర్ 6: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని డంప్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడికి అంజన్న ప్రసాదం

మల్యాల, డిసెంబర్ 6: టీఎన్జీవో జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామకమైన నాగేందర్‌రెడ్డికి శుక్రవారం కొండగట్టు అంజన్న ప్రసాదం అందజేశారు. నాగేందర్‌రెడ్డిని స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల నిర్వహణపై సమీక్ష

కోరుట్ల రూరల్, డిసెంబర్ 6: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీల నిర్వహణపై ఎంపీడీవో వొడెల రామకృష్ణ ఆధ్వర్యంలో పీఈటీలతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 10, 11, 12వ తేదీల్లో పోటీలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 6: వెల్లుల్లకు చెందిన రాజుల సరబాయి, జగ్గసాగర్‌కు చెందిన శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలకు మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు శుక్రవారం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, 25 కిలోల బియ్యం చొప్పున అందజేశారు. ట్రస్టు సభ్యులు శ్రీనివాస్, శోభన్‌రెడ్డి, సునీల్, రాకేశ్, సన్ని, రాజేశ్ పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

మెట్‌పల్లి, డిసెంబర్ 6: మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సు విద్యార్థులు ఆన్‌జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా శుక్రవారం స్థానిక తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసీల్దార్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి విద్యార్థులకు కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, భూముల రిజిస్ట్రేషన్లు, ఉద్యోగుల విధుల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, అధ్యాపకులు జమున, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్‌కు సత్కారం

కథలాపూర్, డిసెంబర్ 6: కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషను పోతారం జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం శాలువాలతో సన్మానించారు. హెచ్ఎం నరహరి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ హరిప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలికోటలో బైక్ చోరీ

కథలాపూర్, డిసెంబర్ 6: కలికోట గ్రామంలో కొండ నవీన్‌కు చెందిన హెచ్ఎఫ్ డిలక్స్ బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. నవీన్ గురువారం రాత్రి తన ఇంటి ఎదుట బైక్ నిలిపి ఉంచాడు. శుక్రవారం ఉదయం చూసే సరికి బైక్ కనిపించలేదు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు నవీన్ తెలిపారు.

రెండో పెళ్లి చేసుకున్న యువకుడికి జైలు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 6: ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వర్ రావుపేటకు చెందిన కోట నరేందర్ రెండో పెళ్లి చేసుకోగా మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ ఏడాది జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ అనిల్ శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కోట నరేందర్ బండలింగాపూర్ గ్రామానికి చెందిన లావణ్యను 2018లో వివాహం చేసుకున్నాడు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు. కాగా, నరేందర్ మరో యువతిని పెళ్లి చేసుకోగా లావణ్య ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. నరేందర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కాగా, కేసు విచారణ అనంతరం నరేందర్‌కు న్యాయమూర్తి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా చేసిన ఎస్ఐ అనిల్, కోర్టు కానిస్టేబుల్ రాజేందర్‌ను మెట్‌పల్లి డీఎస్పీ రాములు, సీఐ నిరంజన్‌రెడ్డి అభినందించారు.

సబ్సిడీపై మక్క విత్తనాలు

మేడిపల్లి, డిసెంబర్ 6: మేడిపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్సిడీపై మక్క విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారి షాహిద్‌అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మక్క బయోసీడ్ 9544 రకం 5 కిలోల బ్యాగ్ ధర రూ. 875 ఉన్నట్లు పేర్కొన్నారు. అవసరమున్న రైతులు ఆధార్‌కార్డు, పట్టా పాసు పుస్తకం జిరాక్స్ ప్రతులతో మండల కేంద్రంలోని కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఎకరానికి రూ. 20 లక్షలు పరిహారం ఇవ్వాలి

గ్రామసభలో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ వినోద్

కథలాపూర్, డిసెంబర్ 6: కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామ పరిధిలో సూరమ్మ ప్రాజెక్టు కుడికాలువలో భూమి కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ. 20 లక్షలు పరిహారం ఇవ్వాలని గ్రామస్తులు అధికారులను కోరారు. పోసానిపేట గ్రామంలో శుక్రవారం భూసేకరణ విషయమై గ్రామసభ నిర్వహించారు. ప్రాజెక్టు కుడి కాలువ కోసం పోసానిపేట గ్రామ పరిధిలో 20.17 ఎకరాలు అవసరమని, అధికారులు సర్వే నంబర్ల వారీగా వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎకరానికి రూ. 20 లక్షలు పరిహారం ఇస్తేనే తమకు న్యాయం చేసినట్లవుతుందని, ప్రభుత్వం, అధికారులు సహకరించాలని పలువురు రైతులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్, సర్వేయర్ రమేశ్, మ